మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 26 ఆగస్టు 2024 పేజీలు 8

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం అంటూ ప్రజల ఆగ్రహం
- ట్రాన్స్ఫారం బంద్ చేసిన అధికారులు
- అనుభవం లేని వారి చేత వేప చెట్లు నరికివేత
- నాలుగు సంవత్సరాల బాలునిపై స్తంభం పడి మృతి



# ఈ నిర్లక్ష్యం ఎవరిది ?



**అలంపూర్ మేజర్ న్యూస్:** అభం శుభం తెలియని చిన్నారి మృతి మృత్యువాతలో పడ్డాడు అధికారుల నిర్లక్ష్యమా వేపచెట్టు నరకే అనుభవం లేని మనుషుల నిర్లక్ష్యమా అంటూ ఇద్దరి మధ్యలో ఓ చిన్నారి బలహీన సంఘటన చోటుచేసుకుంది ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో ఓ చిన్నారిపై విద్యుత్ స్తంభం పడి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే అలంపూర్ మున్సిపాలిటీలోని ఎనిమిదవ వార్డులో ఓ విద్యుత్ స్తంభం వైర్లపై వేపచెట్టు కొమ్మలు వేలాడుతుండడంతో స్తంభం పక్కన ఉన్న గృహాల లబ్ధిదారులు విద్యుత్ అధికారులకు అనేక సార్లు విద్యుత్ స్తంభంపై వేపచెట్టు కొమ్మలు వేలాడుతున్నాయని వాటిని తొలగించాలని విద్యుత్ అధికారులకు మొరాయించుకున్న అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో ఆదివారం రోజు తెలుగు మద్దిలేటి అనే వ్యక్తి తన ఇంటి దగ్గరనే ఉన్న స్తంభము పై వేప చెట్టు కొమ్మలు వేలాడుతున్నాయని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న చందు అనే వ్యక్తికి సమాచారం ఇవ్వగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న చందు ఆ కాలనీలో ఉన్న ట్రాన్స్ఫారం బంధు చేయించి వేప చెట్టు కొమ్మలు తొలగించుకోవాలని తెలుగు మద్దిలేటిని కోరాడు. తెలుగు మద్దిలేటి వేప చెట్టు పైకి ఎక్కి కొమ్మలను ముందుగా చిన్నచిన్న కొమ్మలను తొలగించి అట్టి కొమ్మలను పక్కకు తీసివేశారు అక్కడ నుండి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న చందు వేరే ప్రాంతానికి వెళ్లడంతో వేప చెట్టుపై ఉన్న పెద్ద కొమ్మను తెలుగు మద్దిలేటి నరికి వేయడంతో విద్యుత్ వైర్లపై ఆ కొమ్మ పడడంతో విద్యుత్ స్తంభముకు కింద సిలుము పట్టడంతో స్తంభము విరిగి పడి పోవడంతో అక్కడే ఉన్న తెలుగు మద్దిలేటి కుమారుడు చిన్నారి మహేష్(4). తలపై స్తంభం పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తమై తీసుకువెళ్లగా హాస్పిటల్ లో ఉన్న డాక్టర్ సిబ్బంది చిన్నారి మహేష్ కు వైద్యం చేయగా మృతి చెందడం జరిగిందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. చిన్నారి మహేష్ ను చూసి కుటుంబ సభ్యులు వీధి కాలనీ ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు. అలంపూర్ మున్సిపాలిటీలో చిన్నారి విద్యుత్ స్తంభానికి మృతి చెందడంతో

మిగతా 2లో

ఈ విషయమై జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో మాట్లాడి జరిగిన సంఘటనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సంఘటనపై విచారణ చేయించి తగు చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఎస్. ఈ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.

## స్థానిక సంస్థలు గెలవాలంటే

# సభ్యత్వాలు పెంచుకోవాలి

- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలకు ఎంపీ అరుణ దిశానిర్దేశం
- పార్టీ బలపడితేనే రాబోయే రోజుల్లో బీజేపీకి తెలంగాణ అధికారం
- సభ్యత్వ నమోదులో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో కార్యకర్తలే పార్టీ కీ బలం బలగం అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అదివారం మహబూబ్ నగర్ జిల్లా ఆఫీస్ లో నిర్వాహించిన కార్యశాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీ ఇచ్చిన సూచనల మేరకు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థులను వివరిస్తూ బిజెపి సభ్యత్వాలను మరింత పెంచాలన్నారు. సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలన్నారు. ఒక్కొక్కరు సుమారు 100 మందికీ పార్టీ సభ్యత్వం ఇప్పించాలన్నారు. స్థానిక సంస్థల్లో బలపడి నప్పుడే బిజెపు తెలంగాణలో అధికార పగ్గాలు

మిగతా 2లో

# ఘనంగా తీజ్ ముగింపు ఉత్సవాలు

- గిరిజన సాంప్రదాయానికి ప్రతీకే తీజ్ ఉత్సవాలు
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- ముగింపు వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** గిరిజనుల పండగ తీజ్ ఉత్సవాలు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని గిరిజన భవనంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు కులదేవతకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అచ్చంపేట పట్టణ పుర వీధుల్లో గిరిజనుల ఆరాధ్య దేవతలను ఊరేగించారు మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు బంజార సభ్యులందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో మహిళలతో కలిసి ఆడి పాడారు. తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా తీజ్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయన్నారు

## రైస్ మిల్లర్లపై

# చిన్నచూపు తగదు

- నిబంధనలు పాటించడం లేదని రైస్ మిల్లర్ల ఇళ్లలో దాడులు చేసి ఆస్తులు జప్తు చేయడం సరికాదు
- అధికారుల తీరు మారకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం
- రాష్ట్ర రైస్ మిల్ అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లర్లపై చిన్న చూపు చూడడం తగదని, నిబంధనలు పాటించడం లేదని ఇళ్లలో దాడులు చేసి ఆస్తులు జప్తు చేయడం సరికాదని రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లాలో నలుగురు రైస్ మిల్లుల యజమానుల ఇళ్లపై రెవెన్యూ అధికారులు దాడులు చేసి ఆస్తులను జప్తు చేయడానికి నిరసిస్తూ ఆదివారం రాష్ట్రంలోని మిల్లర్ల యజమానులు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం విలియంకొండ గ్రామ సమీపంలో గల ఓ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైస్ మిల్లర్ల యజమానులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ పార్టీ

మిగతా 2లో



## ఈ నిర్లక్ష్యం ఎవరిది ?

(మొదటి పేజీ తరువాయి)



అలంపూర్ పట్టణమంతా ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. విద్యుత్ స్తంభం దగ్గర వేపచెట్టును కొమ్మలు కొట్టేటప్పుడు విద్యుత్ సిబ్బంది అక్కడ ఉండాల్సింది కానీ విద్యాశాఖలో పనిచేసే సిబ్బంది ఎవరు ఆ సమయంలో అక్కడ లేకపోవడంతో జరగారాని సంఘటన జరిగింది ఒకేసారి వేప చెట్టుకొమ్మ విద్యుత్ వైర్ల పై పడటంతో అక్కడే కింద ఆడుకుంటున్న చిన్నారి మహేష్ పై విద్యుత్ స్తంభం వీరికి పడటంతో అతని ప్రాణాలు అక్కడికక్కడే పోవడంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా లేక వేప చెట్టును కొట్టే అనుభవం లేని తండ్రి అనుభవం లేక వేపచెట్టును విద్యుత్ అధికారులు కొట్టించడమా వీటికి అంతా మూల కారణం విద్యుత్ అధికారులు అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మున్సిపాలిటీలో విద్యుత్తు స్తంభాల ద్వారా ఏదైనా ఎల్సి తీసుకునేటప్పుడు ట్రాన్స్ఫారం బంద్ చేసేటప్పుడు విద్యుత్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొని పనులు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. చిన్నారి మహేష్ మృతి చెందడంతో తల్లిదండ్రులు కాలనీవాసులు అల్లంపూర్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని అలంపూర్ ఎస్సై ఏ నాగరాజుకు ఫిర్యాదును అందించారు. ఫిర్యాదు అందిన తర్వాత ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. చిన్నారి మహేష్ మృతి చెందడంతో వారి కుటుంబానికి న్యాయం జరిపించాలని కాలనీవాసులు అలంపూర్ ప్రజలు ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## సభ్యత్వాలు పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చేపడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలి అంటే పార్టీ సభ్యత్వాలు పెరగాలి అన్నారు. పార్టీ సభ్యత్వం పెంచడం కోసం యువత ఆలోచంచాలన్నారు. ఎన్నికల్లో ఎంత చిత్తశుద్ధితో పనిచేసారో అంతే అంకిత భావంతో పని చేయాలన్నారు.మెంబర్ షిప్ ఎక్కువగా చేసిన వారే బూత్ అధ్యక్షులు అన్నారు. మన సైన్యాన్ని పెంచుకుంటేనే యుద్ధం చేయగలుగుతం అన్నారు. భవిష్యత్తులో బిజెపి అధికారంలోకి రావాలి అంటే మనం చేసే సభ్యత్వమే కీలకం అన్నారు. పార్టీ క్షేత్ర స్థాయిలో బలపడితేనే భవిష్యత్తులో అధికారం అన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలి, ప్రస్తుత రాజకీయం పరిస్థితులు వివరించాలి సభ్యత్వాలు పెంచాలి అన్నారు.నిర్లక్ష్యం చేస్తే మనమే నష్టపోతాం అన్నారు. పార్టీ పదాధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. క్షేత్రస్థాయిలో మహిళలు, యువకులు, అన్ని వర్గాల వారిని కలవాలన్నరు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నచూపు తగదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలో ఉన్న రైతుల నుండి ప్రతి గింజలు కొనుగోలు చేస్తామని చెప్పి ధాన్యం ఎలా ఉందో చూడకుండా ఎలా ఇచ్చిన మిల్లర్లు తీసుకోవడం జరుగుతుందని తద్వారా మిల్లర్లకు నష్టం జరిగిన ఎవరు పట్టించుకోవడం లేదన్నారు . మిల్లర్లు ప్రభుత్వానికి రైతులకు ప్రజలకు బాసటగా ఉండడం జరుగుతుందని అలాంటి తమపై దాడులు చేసి మమ్మల్ని దోషులుగా చిత్రీకరిస్తూ ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేయించుకొని బియ్యం తీసుకుంటే మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, నెలల తరబడి గోదాంలో ధాన్యం నిల్వ ఉండడంతో మిల్లుల యజమానులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఆర్ ఆర్ (రెవెన్యూ రికవరీ యాక్ట్) పేరుతో ఇళ్లపై దాడులు చేసి ఇంట్లో వస్తువులను జప్తు చేయడం ద్వారా మిల్లర్ల యజమానుల కుటుంబాలను వీధిన పడేస్తే ప్రభుత్వానికి ఏమి వస్తుందన్నారు .సెప్టెంబర్ చివరి వరకు సీఎంఆర్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా ముందుగానే మిల్లర్లపై ఒత్తిడి తీసుకువచ్చి దాడులు చేయడం సరికాదన్నారు. గతంలో వనపర్తి జిల్లాలో ఇద్దరు రైస్ మిల్లుల యజమానులు అధికారుల ఒత్తిడి మేరకే గుండెపోటుతో మృతి చెందడం జరిగిందని, మరోసారి నలుగురు మిల్లర్ల ఇళ్లపై దాడులు చేసి ఇంట్లో వస్తువులను జప్తు చేయడం రాష్ట్రంలోని రైస్ మిల్లర్ల యజమానుల మనోభావాలను దెబ్బతీసినట్టుగా ఉందన్నారు. మిల్లింగ్ చార్జీలు పక్క రాష్ట్రంలో రూ. 150 ఇస్తుంటే తెలంగాణలో మాత్రం రూ .10 మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే తరహాలో తెలంగాణలో కూడా మిల్లింగ్ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాయిల్డ్ రా రైస్ మిల్లుల యజమానులు ఐక్యంగా ఉంటే సమస్యలను పరిష్కరించుకో వచ్చునని అన్నారు. రైస్ మిల్లులపై దాడులు ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయడంతో పాటు హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు తేనేటి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ , కోశాధికారి జగన్, రాష్ట్రంలోని వివిధ జిల్లాల మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, మిల్లర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డికె అరుణకు ఆహ్వానం పలికిన లోపాయపల్లి లక్ష్మమ్మ దేవాలయ కమిటీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న శ్రీశ్రీ లోపాయపల్లి లక్ష్మమ్మ దేవాలయ శ్రావణమాసంలో ఈనెల 30 వ తేది శుక్రవారం నాడు జరిగే జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ లక్ష్మమ్మ దేవాలయ కమిటీ సభ్యులు సాధారంగా పాలమూరు పార్లమెంట్ సభ్యులు డికె అరుణ ని కలిసి అమ్మవారి దేవాలయం సందర్శించి, జాతర మహోత్సవానికి రాగలరని ప్రత్యేకంగా వారిని ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపములో ఉన్నటువంటి చారిత్రక ఆధ్యాత్మిక కేంద్రంగా వెలిసినటువంటి లోకాయపులక్ష్మీ మాత విశిష్టతను తెలియజేస్తూ దేవాలయ సమీపంలో గల రెవెన్యూ భూములో సైనిక్ స్కూల్ మరియు ఆర్టీఏ ఆఫీసులు ఇక్కడ శాంక్షన్ అయినట్లు గత ప్రభుత్వాలు వెల్లడించి వాటిని అమలు చేయలేకపోయినాయి. కావున ఎంపీ గా ఈ ప్రాంతంలో వాటిని తప్పకుండా సాంక్షన్ చేయించి వాటిని పూర్తి చేయాలని ఇక్కడ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని ఆలయ కమిటీ సభ్యులు వారికి వివరించడం జరిగింది.ఎంపీ డికె అరుణ వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాత తప్పకుండా దేవాలయానికి సందర్శించి, ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించి వాటి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై దేవాలయ కమిటీ సభ్యులు ఎంపీ కి ధన్యవాదాలు తెలియజేశారు . ఆలయ కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు కన్న జగదీష్ , కోశాధికారి లప్పఅశోక్ సభ్యులు పిల్లి నరసింహులు, లడ్డి రమేష్ కలిసిప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది.

# గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావాలి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**పాలమూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో ఆదివారం 5వ అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ 2024 టౌర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పతాకం ఆవిష్కరించారు. వివిధ జిల్లాల కు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేయగా, క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించి బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా వ్యవహారాలు సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే అసెంబ్లీ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులను వెలికితీసేందుకు త్వరలో సియం కప్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా టౌర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా వ్యవహారాల సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎన్ పి వెంకటేష్, డివైఎస్ఓ శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జాకేర్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి నసారుల్లా హైదర్ పాల్గొన్నారు.

# కరాటేతో దేహదారుఢ్యం పెంపు - జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.కృష్ణయ్య



**పాలమూరు మేజర్ న్యూస్ :** కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దేహధారుఢ్యంతో పాటు మానసికంగా ఎదగవచ్చని జీకే మాస్టర్ షోటో కాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ చీఫ్ జి.కృష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రం కుర్విని శెట్టి కాలనీ లో గల అక్షర స్కూల్ లో జీకే షోటోకాన్ పట్టణ అధ్యక్షులు , మాస్టర్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాజు స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ గణేశ్ భవన్ లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవ సమితి సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాల్లో రాజకీయ ప్రమేయం ఉండరాదని, ప్రజలకు ఇబ్బందులు కల్పించకుండా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం డిసెంబర్ 3 నాడే మీకు వచ్చిందని, గ్రూపులు, వర్గాలు చేయరాదని సూచించారు. ఐక్యమత్యంతో సామరస్యంగా ఇబ్బందులు లేకుండా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిష్టతో నియమాలతో గణేష్ మండపాలలో పవిత్రం గా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా మంచి సంకల్పం తో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ నంబరు కోసం వచ్చిన వారికి ఏదైనా ఒక కట్టుబాట్లు చేయాలి అని విశ్వహిందూ పరిషత్ సభ్యులను కోరారు. అందరం ఇక్కడే పుట్టాం ఈ మట్టిలోనే కలిసిపోయే వాళ్ళం కాబట్టి కుల మతాలకు అతీతంగా కలిసి కట్టుగా పండుగలు, పర్వదినాలు జరుపుకోవాలని ఆయన యువతను ఉద్దేశించి చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మద్ది యాదిరెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ రెడ్డి, గోపాల్ యాదవ్ , అబ్దుల్ హక్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తర్నికల్ తండాకు చెందిన ఆంబోతు రాజు నాయక్ అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 3వేల రూపాయల ఆర్థిక సాయాన్ని తన అనుచరుల ద్వారా అందజేశారు, రాజు నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్య నాయక్, మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, శేఖర్, రవి నాయక్, బాను నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్ ,మోహన్ నాయక్, హనుమంతు నాయక్, పత్యానాయక్, హనుమా నాయక్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 27న రాష్ట్ర విద్యా సమాలోచన సదస్సు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ఈనెల 27న తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టిఎల్ఎఫ్) ఆధ్వర్యంలో పాలమూరు పట్టణంలోని వి.వి కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర విద్యా వ్యవస్థపై సమాలోచన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో సావిత్రి బాయి పూలే బాలికల వొకేషనల్ కళాశాలలో కరపత్రాలను విడుదల చేశారు. విద్యావిజ్ఞానానికి దారి తీయాలని, వికాసానికి పాటుపడాలన్నారు, శాస్త్రీయతన పెంపొందిం చాలని సబ్బండ వర్గాల ప్రజలని ఏకం చేసి అఖండ భారత నిర్మాణానికి పాటుపడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో టి ఎల్ ఎఫ్ కల్వకుర్తి డివిజన్ అద్యక్షులు యాదయ్య, కరస్పాండెంట్ రాజేందర్, టిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు గోపాల్, సదానందం గౌడు, పరషురాం ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## కేజీబీవీ సమస్యలను పరిష్కరించాలి

### - ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి సి.రాజు



**అమరచింత, మేజర్‌న్యూస్:** కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి సి.రాజు తెలిపారు. ఆదివారం అమరచింత, ఆత్మకూరు మండలాలలోని కేజీబీవీ పాఠశాలల్లోని నాన్ టీచింగ్, వర్కర్స్ ను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేజీబీవీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, కార్మికుల ను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు జీతాలను పెంచాలని ప్రభుత్వానికి ఆయన కోరారు. నాన్ టీచింగ్, వర్కర్స్ యొక్క రిటైర్మెంట్ 65 సంవత్సరాలుగా చేయాలని, రిటైర్డ్ అయిన వారికి ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరిగే ధర్నాకు కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శోభ, అనురాధ, పద్మ, స్వర్ణ, రోజా, రాజేశ్వరి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు

### - అచ్చంపేటలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆత్మీయ సమ్మేళనం నిర్వహణ

### - విశ్వహిందూ పరిషత్ ప్రఖండ జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వర శర్మ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** హిందువులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదని నాగర్ కర్నూల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందూ బంధువులు అందరూ ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని, ఆలస్యం చేస్తే మరెన్నో దారుణాలు చూడాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌లో హిందువులకు సంబంధించినటువంటి వ్యాపారస్తులపై దాడులను, మహిళలపై జరిగినటువంటి అత్యాచారాలను గుర్తు చేశారు. కుల మతాలకు, పార్టీలకతీతంగా ఏకమై హిందువులపై దాడులు జరగకుండా ప్రతిఘటించాలని సూచించారు హిందువులు ఐక్యతతో మేదగాలని హిందువులపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ అచ్చంపేట ప్రఖండ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మంత్రాల వేణుగోపాల్, కార్యదర్శిగా కమలేకర్ నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులుగా కోట భాస్కర్, పాపిశెట్టి శ్రీనివాసులు, అనురాధ, సునీత బాయి, మాతృ శక్తి విభాగ్ ప్రముఖ్ హేమలత, సహాయ కార్యదర్శులుగా శకుంతల, పాండురంగం, మహేష్ చారి, కోశాధ్యక్షులుగా కండే బాలరాజ్, ఉప కోశాధికారిగా సిద్ధంశెట్టి కర్ణ స్వామి, బజరంగదళ్ ప్రముఖ్ శివచంద్రను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకరయ్య, వీరబొమ్మ లక్ష్మీనరసింహ, ప్రమోద్ ప్రసాద్ సింగ్, కేతేపల్లి వెంకటేష్, బంధం శ్రీను, సాయి లీల, పెద్ది మురళి, కొత్త విజయ్ కుమార్. శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరళ్లపల్లిలో భక్తి శ్రద్ధలతో పోచమ్మ, కోట మైసమ్మ బోనాలు

### - పోచమ్మ కోట మైసమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి - కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుధాకర్ గౌడ్





**బాలానగర్ మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నేరళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం నుండి ఆట పాటలతో పోచమ్మ, కోట మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్ తెలిపారు. శివసత్తు అమ్మవారి బోనం ఆట పాటలతో అమ్మవారి విన్యాసాలతో బోనాల పండుగను జరుపుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే అమ్మవారి బోనంతో గ్రామ కోట మైసమ్మ ఆశీస్సులతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బోనాల వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు కొనసాగిన బోనాల ఉత్సవాల నేపథ్యంలో సంస్కృతి కార్యక్రమాలు, సాంప్రదాయాలు వెల్లి విరిసాయి.

## ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ట్రాఫిక్ పోలీసులు



నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్: నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ఆదివారం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందఅని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్ రెడ్డి, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో ఘనంగా వెంకట లక్ష్మమ్మ ఉత్సవాలు





**అమ్రాబాద్ మేజర్ న్యూస్** అమ్రాబాద్ మండల కేంద్రంలో గౌడ సంఘం వారు శ్రీశ్రీశ్రీ వెంకటలక్ష్మి అమ్మవారు బ్రహ్మోత్సవాలు మూడు రోజుల నుంచి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారుమొదటిరోజు పందిరి రెండవ రోజు గంగ స్థానం మూడవ రోజు అమ్మవారికి బోనాలు మేకపోతులను ముక్కులను అమ్మవారికి సమర్పించుకు న్నారు ప్రతి సంవత్సరము వారికి గౌడ కులస్తులు వారి కులదైవంగా కొలుస్తారు వెంకట లక్ష్మమ్మ అమ్మ వారు ఉత్సవాలను గౌడ సంఘం అధ్యక్షుడు నోముల రాజారాం గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి ఉపాధ్యక్షుడు తిరుపతయ్య ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ కోశాధికారి సురేష్ గౌడ్ అమ్మవారి ఉత్సవాలను నిర్వహించారు

## చౌక్ బజార్ మిత్రమండలి ఆధ్వర్యంలో రేపు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం చౌక్ బజార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మిత్రమండలి అధ్యక్షులు హరినారాయణ బట్టడ్, సభ్యులు టౌన్ బిల్డర్ వెంకట్ రాములు, ప్రకాష్ బట్టడ్ , వద్దినారాయణ జి శివకుమార్ మురళి రాజ్ ఘట్ బ్రదర్స్, ఆనంద్ పసారి, లక్ష్మణ్ చారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా రేపు మంగళవారం ఉదయం 9 గంటలకు మెయిన్ చౌక్ లో శ్రీకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు సాయంత్రం ఐదు గంటలకు ఉట్టికొట్టే కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. వేడుకలకు హిందూ బంధువులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ పాండురంగ స్వామి ఆలయ కమిటి చైర్మన్‌గా యుగంధర్ రెడ్డి



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమళ్ల గ్రామంలోని శ్రీ పాండురంగ స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ గా వి. యుగేందర్ రెడ్డి ఎంపికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా వి.వినయ్ కుమార్ రెడ్డి, ఆనంద్ గౌడ్, కోశాధికారి గా వి.వేణుగోపాల్ రెడ్డిలు ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా ఆలయ అభివృద్ధికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని యుగేందర్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గం ను గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ పురోహితులు శ్రీధర్ జోషి, గౌరవాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పద్మ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భగవంతు రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జక్కన్న గారి బాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గడ్డం భీమన్న, గజేంద్ర రెడ్డి, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## రుణమాఫీని మరిపించేందుకే 'హైడ్రా'మా

### - బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్



**ఆత్మకూర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తోందని ఆత్మకూర్ మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ అమ్మాపురం అశ్విన్ కుమార్ విమర్శించారు. రైతు రుణమాఫీ నుంచి దృష్టి మరలించేందుకే కుటిల యత్నాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఆదివారం అశ్విన్ మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు కలత చెందుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. నిత్యం ఏదో ఒక సంచలనం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుంటోందని ఎద్దేవా చేశారు. సెలబ్రిటీల నిర్మాణాలు కూల్చివేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, రుణమాఫీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే హైడ్రాతో హైప్ ఇస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ అమలు చేయాలని అశ్విన్ కుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 28న స్పాట్ కౌన్సిలింగ్

### - సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలుర ప్రిన్సిపాల్ తీగల అంజయ్య

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలురు) నందు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసి బైపిసి గ్రూపులలో మిగిలిపోయి ఖాళీగా ఉన్న 32 సీట్లకు ఈనెల 28వ తేదీ బుధవారం నాడు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలుర ప్రిన్సిపాల్ తీగల అంజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు కౌన్సిలింగ్ లో పాల్గొనే విద్యార్థులు కచ్చితంగా మార్చి-2024 లో తెలంగాణ పదవ తరగతి బోర్డు నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలని స్పాట్ అడ్మిషన్లలో పాల్గొనే విద్యార్థులు తమ ఒరిజినల్ గుర్తింపు ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు అదే విధంగా ఎంపిసి గ్రూప్‌లో ఎస్సీ-17. ఎస్టీ-1. బీసీఈ-1.ఓసి-1 బైపిసి గ్రూప్ లో ఎస్సీ-10.బీసీఈ-1.ఓసి-1 చొప్పున మొత్తం 32 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు మరిన్ని వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని కోరారు.

# గురుకులాల్లో సమస్యలు పరిష్కరించండి

### - సొంత భవనాలు నిర్మించండి - బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గురుకులాల్లో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. బాదేపల్లి పట్టణంలోని పెద్ద గుట్ట దగ్గర గల మహాత్మ జ్యోతిబాపూలే (నవాబ్ పేట్) బీసీ గురుకుల పాఠశాలను ఆదివారం ఆయన సందర్శించారు. వసతులను పరిశీలించారు. విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో హాస్టల్ గది, డైనింగ్ హాల్, రెండు తరగతి గదులు ఒకే హాల్లో నిర్వహిస్తుండడం వల్ల విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కిటికీలకు రెక్కలు బిగించక పోవడంతో పాటు ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడం వల్ల విద్యార్థులు దోమకాటుకు గురవుతున్నారని, సరిగా నిద్ర పట్టడం లేదని బాధపడుతున్నారని తెలిపారు. వర్షం వస్తే బిల్డింగ్ మొత్తం కురుస్తుందని, మరుగుదొడ్లకు డోర్లు లేకపోవడం తోపాటు లైటింగ్, నీటి సౌకర్యం లేదని, పాములు తేళ్లు చొరబడుతున్నాయని తెలిపారు. బైర్భూమికి బయటకు వెళ్తున్నారని, విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని,ప్రభుత్వం గురుకుల పాఠశాల నిర్వహణపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. నీటి సంపులను శుభ్రం చేయడం లేదని, ఉడికి ఉడకని అన్నంతో పాటు అన్నంలో పురుగులు, రాళ్లు వస్తున్నాయని, తప్పని పరిస్థితిలో అదే తినడం వల్ల కడుపులో నొప్పి వస్తుందని, నర్సు అందుబాటులో ఉండకపోవడం వల్ల వైద్యం అందించేందుకు స్పందించేవారు కరువయ్యారని విద్యార్థులు ఆవేదన చెందుతున్న విషయాన్ని ప్రస్తావించారు. విద్యార్థుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గురుకుల పాఠశాలలకు సొంతభవనాలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీసేన మండల ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు, నాయకులు బీమ్ రాజ్, శివశంకర్, కావాలి రాములు,వెంకటేష్, మల్లె బోయిన్ పల్లి గోపాల్,శివ రాములు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు కాలువలు ఉన్నా.. సాగునీరు లేదాయే

### - సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం



**అమరచింత, మేజర్‌న్యూస్:** అమరచింత మండల పరిధిలోని కొంకని వాని పల్లె, పామిరెడ్డి పల్లెలకు బూత్పూర్, సంగం బండ రిజర్వాయర్ల కాలువలు ఉన్న సాగునీరు అందించడంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం ఆందోళన చెందారు. ఆదివారం కొంకనివాని పల్లెలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మాజీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో భూత్పూర్, సంగం బండ రిజర్వాయర్ల నుంచి అమరచింత మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించేందుకు కాలువలను తవ్వారు. అప్పటి నుంచి నేటి వరకు పామిరెడ్డిపల్లి, కొంకనివాని పల్లె గ్రామాల చెరువులను సాగునీటితో నింపి రైతులకు పంట పొలాలకు సాగునీటిని అందించేందుకు అప్పట్లో ప్రభుత్వ లక్ష్యం. కానీ గత ప్రభుత్వం కూడా ఆ కాలువల ద్వారా సాగునీటిని అందించకపోవడం సిగ్గుచేటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గతంలో తవ్విన కాలువల ద్వారా సాగునీరును అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పామిరెడ్డిపల్లి, కొంకనివాని పల్లె రైతులు సాగునీరు లేక భూములను బీడు భూములుగా ఉంచారని ఆయన విచారం చేశారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్పందించి రైతులకు సాగునీరు అందించుటకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి. కుతూ బ్, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ మత్తులో యువత..

### - డ్రగ్స్, మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో ప్రభుత్వ వైఫల్యం - డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసలై యువత పెడదారిన పడుతున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ ఆందోళన చెందారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని జివిస్ భవనంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల దందా విస్తరించిన ప్రభుత్వం నిద్రమత్తులో ఉందని విమర్శించారు. గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిసలై మత్తు నుంచి బయట పడలేక ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ శివారులో రసాయనాలు తయారీ ముసుగులు మాదకద్రవ్యాల తయారీ గుట్టగా సాగుతుందని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పోర్టులను, ఎయిర్పోర్టులను ప్రైవేట్ పరం చేసిన తర్వాత డ్రగ్స్ మాఫియా విచ్చలవిడిగా మత్తు పదార్థాల అక్రమ రవాణా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆదాని కి చెందిన ముద్రపోర్టులో 3 వేల కోట్ల డ్రగ్స్ పట్టుబడిన కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. సమాజంలో యువతను కాపాడే బాధ్యత ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఐక్యమై గంజాయి, డ్రగ్స్ అరికట్టి సమాజాన్ని కాపాడుదామని నినాదంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి. రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, డి వై ఎఫ్ ఐ సీనియర్ నాయకులు జివిస్. గోపి, వెంకటేష్, అజయ్, ఆర్ ఎన్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో భక్తిశ్రద్ధలతో మహంకాళి అమ్మవారి బోనాలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లేపల్లి గ్రామంలో గ్రామస్తులు ఆదివారం శ్రావణమాసం మహంకాళి అమ్మవారి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను అలంకరించి ఊరేగింపు చేస్తూ ఆలయానికి చేరుకున్నారు. బోనంకుండలోని నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సీజన్‌లో తమకు ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన పోతురాజుల విన్యాసాలు, చిన్నారుల నృత్యాలు, డప్పుల సప్పుల్లు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా సోదరులు భక్తిశ్రద్ధలతో తీజ్ ఉత్సవాలను జరుపుకుంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, భూపతిరెడ్డి, ఆశాదీప్ రెడ్డి, సంజీవ్ యాదవ్, హన్మనాయక్, రమేష్ నాయక్, బాలు నాయక్, శ్రీకాంత్, సంతు యాదవ్, రమ కాంత్ రెడ్డి, డాక్టర్ శివరాం, డాక్టర్ యశోద భాయ్, బంజారా సోదరులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని మిలీనియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఆదివారం పాఠశాల విద్యార్థులను శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. విద్యార్థుల కోలాటం, ఉట్టి కొట్టి కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రేణుధర్, కరస్పాండెంట్ కరుణాకర్, వివిధ వేషాధారణలో వచ్చిన చిన్నికృష్ణులను, గోపికలను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మేఘూరెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గ మండలాల్లోని గ్రామాలకు నూతన విద్యుత్ ఉపకేంద్రాలను మంజూరు చేయించిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని ఆదివారం వనపర్తి మండలం కాశీంనగర్, పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది ఎమ్మెల్యేల చుట్టూ తిరిగిన అధికారులకు పలు మార్లు విన్నవించుకున్న ఇప్పటి వరకు ఎవరు పట్టించుకోలేదని విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఒకే ఒక్కసారి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకువస్తే ఒక్క నెలలోనే మా గ్రామాలకు విద్యుత్ ఉపకేంద్రాలను మంజూరు చేయించారని, వారు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన సత్య యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు సత్య యాదవ్, ఇట్టి సంధర్బంగా మంత్రి వర్గ బాధ్యతలు చేపట్టినందున వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టర్లు హాస్టల్లో నిద్రించడం కాదు కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర నుంచి మేల్కోవాలి

### - బిజెపి ఓబీసీ రాష్ట్ర ఆఫీస్ కో సెక్రెటరీ సంకాపురం శేఖర్





**ఐజ మేజర్ న్యూస్:** కలెక్టర్లు మాస్టర్లు నిద్రించడం కాదు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నిద్రను మేలుకోవాలి. అని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఆఫీస్ కో సెక్రటరీ సంకాపురం శేఖర్ అన్నారు. ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఆయన సందర్శించారు. మీ సందర్భంగా బిజెపి ఓబీసీ రాష్ట్ర ఆఫీస్ కు సెక్రటరీ సంకాపురం శేఖర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ లో చాలీచాలని బడ్జెట్ తో నడుస్తున్న బీసీ హాస్టల్లు గతంలో వారానికి ఆరు గుడ్లు మరియు ఆరు పండ్లు ఇచ్చేవారు ఇప్పుడు వారానికి ఒక గుడ్డు ఒక పండు ఇస్తున్నారంటే బీసీ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ కున్న వైఖరి ఏమిటో స్పష్టం ఔతుంది ప్రతి విద్యార్థికి ఒక నెలకు రూ 1000 చొప్పున బడ్జెట్ వస్తే పిల్లలకు ఎలాంటి న్యూట్రీషియస్ ఫుడ్ ఇవ్వగలుగుతారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పర్యవసానంగా విద్యార్థులు మానసికంగా దుర్బలంగా తయారవుతున్నారు అన్నారు. మూడు పూటల భోజనం పెట్టడం వల్ల న్యూట్రిసియస్ లోపంతో చదవు పై దృష్టి పెట్టక బలహీన మానవ వనరులు గా తయారవుతారు అని వాపోయారు. గత ప్రభుత్వం అక్టోబర్ 2023లో బీసీ హాస్టల్ లో ఉన్న విద్యార్థులకు బడ్జెట్ పెంచుతామని చెప్పారు కాని ఇంతవరకు ఆ ఉసేత్తని కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పుట్టుక నుండి బీసీలను పట్టించుకోకుండా తగిన సంక్షేమ పథకాలను అందించకుండా ద్రోహం చేస్తూనే ఉంది సన్నబియ్యం ఇస్తామని చెప్పి దొడ్డు బియ్యంతోనే సర్ది చేస్తుంది అ భోజనం చేయడం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు అదే విధంగా హాస్టల్‌లో బెడ్స్ తగిన వసతులు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మానసికంగా ధైర్యంగా మరియు శారీరకంగా దృఢంగా ఉండాలని చైతన్య పరిచారు. తదనంతరం విద్యార్థులకు అరటిపండ్లు పంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు మేకల ఆంజనేయులు అడ్వకేట్ తిరుమలేశ్ కార్యవర్గ సభ్యులు ముగొనిపల్లి పరుష రామ్ సిందనూర్ గోపాల్ వీరేంద్ర బైనపల్లి వినోద్ అయిజ రమేష్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పోలింగ్ బూత్‌లో 200 సభ్యత్వాలు లక్ష్యంగా పనిచేయాలి

### - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి బూత్ లో 200 సభ్యత్వాలు లక్ష్యంగా పని చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు-2024 కార్యశాల( వర్క్ షాప్) జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. సభ్యత్వ నమోదు-2024 కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి మాట్లాడుతూ జిల్లా మండల బూత్ స్థాయి , మోర్చాలు ఆగష్టు 30 వరకు వర్క్ షాపులు నిర్వహించి జిల్లాస్థాయిలో ఐదుగురు, మండల స్థాయిలో ముగ్గురు, శక్తీ కేంద్రంలో ఇద్దరు కన్వీనర్లను నియమించి సభ్యత్వ నమోదుపై క్షేత్రస్థాయి వరకు అవగాహన కల్పించాలని ప్రతి బూత్ లో 200 కు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని వనపర్తి అసెంబ్లీలో 294 బూత్ లకు గాను 48 వేలు లక్ష్యంగా పనిచేయాలని, తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో వనపర్తి అసెంబ్లీలో 63 వేల ఓట్లు వచ్చాయని అందులో 75% తగ్గకుండా 48 వేల సభ్యత్వాలు చేయించి రాష్ట్ర పార్టీకి పంపించాలని సూచించారు. సభ్యత్వాలను నాలుగు రకాల ఫార్మాట్ లలో మొదటిది ఓటరు ఫోన్ తో మిస్డ్ కాల్స్ ద్వారా రెండు నమో యాప్, మూడు ఫోన్ లేని ఓటర్లకు ఫిజికల్ ఫామ్ ఫిలప్ నాలుగు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా సభ్యత్వం పొందవచ్చునని అందరూ కూడా ఆన్లైన్లోనే సభ్యత్వాలు పూర్తి చేయాలని సెప్టెంబర్ 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ప్రారంభమై 25వ తేదీ వరకు మొదటి దశ పూర్తవుతుందని, అక్టోబర్ 1-15 వరకు చివరి దశ పూర్తవుతుందని, 2013 నుంచి ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తల బలం కలిగిన పార్టీగా బీజేపీ చరిత్ర సృష్టించిందని, కార్యకర్తల బలంతోనే మూడవ పర్యాయం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యారని, దేశంలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని కార్యకర్తల బలం బిజెపికి ఉన్నదని మరొకమారు సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమం ద్వారా మన రికార్డును మనమే తిరగరాయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం , చిత్తారి ప్రభాకర్,పి అలివేలమ్మ, కదిరే మధు , కే మాధవరెడ్డి, సుమిత్రమ్మ, ఏ.సీతారాములు, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, ముప్పూరి చెన్నయ్య, పెద్దిరాజు , మనీవర్ధన్ సాగర్, బచ్చు రాము, అశ్విని రాధ ,రాజశేఖర గౌడ్, గంధం ప్రవీణ్, ఎండి ఖలీల్, సూగూరు లక్ష్మీ, కవిత, మల్లికార్జున్, బుచ్చిబాబు గౌడ్ ,వెంకటేష్, అజయ్ గౌడ్, తిరుపతయ్య, విష్ణువర్ధన్ ,నారాయణ ,మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల సంఖ్యను పెంచి ప్రతి పల్లెకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలి

### - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచి ప్రతి పల్లెకు బస్సులను ఏర్పాటు చేయాలని అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో జెండాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని డిపోలలో సరిపోయినన్ని బస్సులు లేక మహిళలు పురుషులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు బస్సులలో సంఖ్య పెరిగిపోయి అందరూ నిలబడి పోవాల్సినటువంటి పరిస్థితి దాపురించింది బస్సులు సరిపోవడం లేదు ఏ బస్టాండులో చూసినా ప్రజలు కిటకిటలాడుతున్న దృశ్యాన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నేతలు ఏ నిర్మల. కే రజిత .సైదమ్మ. పార్వతమ్మ. శివ .లీల సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోచమ్మ బోనాలు





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని పోచమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలతో రైతులు తులతూగాలని పోచమ్మ తల్లిని మొక్కుకున్నారు, భక్తిశ్రద్ధలతో మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించి, కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు, అనంతరం తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు భక్తులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్ 19 వ వార్డుకు చెందిన మున్నా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం పంపించారు. వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, తిరుపతి నాయక్, గోపికృష్ణ సాగర్, ఉండెకోటి రాములు, వెంకటేష్లు మున్నా షాప్ మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ.5వేలు ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలో ఓ శుభకార్యానికి ఎనుముల తిరుపతి రెడ్డి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మర్యాదగాపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మార్కెట్ కమిటీ చైర్మన్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి






**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో తాజ్ మండి నూతన రెస్టారెంట్ ను ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రెస్టారెంట్ ఓనర్ సమ్మద్ ఎమ్మెల్యేకు బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. నాణ్యమైన, రుచికరమైన భోజనానికి ప్రాముఖ్యత ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, పిసిసి డెలిగేట్, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సోషల్ మీడియా కన్వీనర్, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి

**రాజాపూర్, మేజర్‌న్యూస్:** బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బీపీ మండల్) ఆగస్టు 25, 1918న బిహార్ రాష్ట్రంలో జన్మించారని మదేపురలోని జమీందార్ రాస్ బిహారీ లాల్ మండల్ కుమారుడు. కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుడైన ఆయన స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలపరుస్తూ బ్రిటిష్ వారిపై పోరాడారని రాజాపూర్ మండల పలు పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతిని పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... బీపీ మండల్ దర్భంగా హైస్కూల్ లో చదివే రోజుల్లో హాస్టల్లో కింది కులాల విద్యార్థులపై జరిగే వివక్ష మీద తిరుగుబాటు చేశారన్నారు. ఎక్కువ కులాలు, తక్కువ కులాలు అనే తేడా లేకుండా ఆ హాస్టల్లో విద్యార్థులందరూ కలిసి భోజనం చేయడం వారి పోరాట ఫలితమేనని... డిగ్రీని పూర్తి చేసి 1946 నుంచి 1951 వరకు బిహార్లో హానరరీ మెజిస్ట్రేట్ గా ఒక్క రూపాయి జీతం తీసుకుంటూ పని చేశారన్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికలలో బిహార్ రాష్ట్ర విధానసభకు ఎన్నికయ్యారని పేర్కొన్నారు. బిహార్ రాష్ట్రంలో ఒక గ్రామంలోని దళితులపై అగ్రకుల భూస్వాముల దాడిని నిరసిస్తూ అసెంబ్లీలో ప్రసంగిస్తే అప్పట్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యంతరం వ్యక్తం చేశారని. మండల్ పోరాట స్ఫూర్తిని గమనించిన డాక్టర్ రామ్ మనోహర్ లోహియా వారిని సోషలిస్ట్ పార్టీలోకి ఆహ్వానించి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడిగా నియమించారన్నారు. తరువాత పార్టీని అధిక సంఖ్యలో శాసనసభ్యులను మండల్ గెలిపించారని... అనంతరం కొన్ని కారణాలవల్ల విభేదించిన మండల్ శోషిత్ దళ్ అనే పార్టీని ఏర్పాటు చేసి కాంగ్రెస్ సహకారంతో 1968లో బిహార్ ముఖ్యమంత్రి అయ్యారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజపూర్ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











**బాలానగర్ మేజర్ న్యూస్ :** బహుజనులకు రిజర్వేషన్ల కోసం నిరంతరం పోరాటం చేసిన సామాజిక న్యాయ సూత్రధారి బి.పి మండల్ 106వ జయంతి కార్యక్రమాలను బాలానగర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బాలానగర్ మండల బహుజన నాయకులు అరేళ్ళ యాదయ్య తదితరులు మాట్లాడుతూ.. బి పి మండల్ బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, జిల్లా మేజిస్ట్రేట్ గా, జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ గా సేవలందించారన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు మేలు చేసిన మహనీయుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని కేంద్రంలో విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించాలని చైర్మన్‌గా ఉన్న మండల్ కమిషన్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇది జాతీయ 2వ బీసీ కమిషన్ మండల్ దేశవ్యాప్తంగా పర్యటించి 1980 డిసెంబర్ 31న 40 సూచనలు చేస్తూ నివేదిక సమర్పించారన్నారు. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు సాధించడమే మండల్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరేళ్ళ యాదయ్య, కుర్వ శ్రీనివాస్, శివ కుమార్, ఆర్ సతీష్, రాఘున, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల్ సిపార్సులను అమలు చేయాలని బీసీ సేన నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీపీ మండల్ 106వ జయంతిని ఆదివారం జడ్చర్ల అంబేద్కర్ కూడలిలోని పూలె విగ్రహం వద్ద బీసీ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది వడ్లని శేఖర్ యాదవ్ తో పాటు పలు బీసీ,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో, రాష్ట్రంలో వెంటనే కులగణనను నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టి కామారెడ్డి బీసీ డెక్లరేషన్ లో చెప్పిన 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల్లో మండల్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని, మండల్‌కి భారత రత్న ప్రకటించాలని కోరారు. బిపి మండల్ సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ వివిధ పార్టీల, సంఘాల నాయకులు బాదిమి శివకుమార్, అశోక్ యాదవ్, కోడ్గల్ యాదయ్య, అయ్యన్న రేణుకమ్మ, ప్రణీల్ చందర్,శ్రీకాంత్ చందర్,అయ్యన్న ఆలూరి శశికిరణ్, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు జంగయ్య, దగ్గుల బాలరాజ్, పరమ టయ్య,జంగయ్య, బాగి కృష్ణ యాదవ్, రాఘవేంద్ర ముదిరాజ్, బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, బీమ్ రాజ్ వెంకటేష్, గోపాల్, చాపల శ్రీను శివశంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

**బీసీల ఆరాధ్యుడు బిపి మండల్ – బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్**

మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ : ఎవరి వల్ల బిసిల సామాజిక న్యాయానికి ప్రాతిపాదిక లభించిందో, ఎవరి వల్ల బిసిల రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా ప్రారంభం కావడానికిమార్గం సుగమం అయిందో, ఎవరి వల్లదేశంలోని సగం జనాభా బతుకులు మెరుగు పరుచుకోవడానికి, రాజకీయాలను ప్రభావితం చేయడానికి ఒక ఆసరా దొరికిందో ఆయనే బిసిల ఆరాధ్యుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీపీ మండల్ జన్మదిన సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో ఆదివారం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీపీ మండల్ ఫోటోకు పూలమాలలు వేసి వివిధ బీసీ కుల సంఘ అధ్యక్షులు, నాయకులు, అభిమానులు ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బీహార్ లోని సహార్సా లో 25 ఆగస్టు1918లో యాదవ కుటుంబంలో జన్మించిన మండల్ తన 23వ ఏట జిల్లా కౌన్సిల్ కు 1952లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని 1965లో తన నియోజక వర్గంలో మైనార్టీలపై, దళితులపై పోలీసులు దాడి చేసినప్పుడు అసెంబ్లీలో తన పార్టీపై గొంతు ఎత్తుటకు ప్రయత్నిస్తే ముఖ్యమంత్రి అడ్డుకోవడంతో ఆత్మగౌరవం కోసం రాజీనామా చేసి సంయుక్త సోషలిస్టు పార్టీ లో చేరినాడని శ్రీనివాస్ సాగర్ అన్నారు. 1979 జనవరి 1న నియమించబడిన బిపి మండల్ కమిషన్ ఒబిసిలను గుర్తించుటకు 11 ప్రమాణాల ను తీసుకుంది. వాటిని సామాజిక, విద్య, ఆర్థిక అనే మూడు ప్రధాన శీర్షికల కింద వర్గీకరించింది. దేశంలో 3743 కులాలకు చెందిన జనాభాలో 52 శాతం గల వారిని ఇతర వెనకబడిన తరగతులుగా గుర్తించింది. జాతీయ స్థాయిలో బిసి సంఘాల పోరాటంవల్ల వి.పి.సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 7ఆగస్టు 1990 న మండల్ కమిషన్ సిఫార్సు ప్రకారం విద్య, ఉద్యోగాల్లో ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఇస్తున్నట్లు ప్రకటించిందన్నారు. బిపి మండల్ సిఫార్సులతో వి.పి. సింగ్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తే, అవి నేడు ప్రభుత్వాల చర్యల వల్ల నిర్వీర్యం కాబడుతున్నాయి. బిపి మండల్ జయంతి సందర్భంగానైనా రాజ్యాంగపరంగా మన హక్కులను గుర్తెరిగి వాటిని సాధించుకోవలసిన బాధ్యత బీసీ బిడ్డలందరిపైన ఉందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాండ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, ముదిరాజ్ సంఘంనాయకుడు గంజి ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, బిసి జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు అశన్న ముదిరాజ్, రజక సంఘం జిల్లాఅధ్యక్షుడుపురుషోత్తం, రజక సంఘం జాతీయ దోబీ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షుడు బాలచందర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ మహబూబ్నగర్ కో కన్వీనర్ రుద్రారం సత్యం, బీసీ సమాజ్ సభ్యులు నరసింహ, రఘు, కృష్ణ ముదిరాజ్, ఆంజనేయులు సాగర్, తిరుపతయ్య, కుర్వ మల్లేష్, గాయకుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ ల దాడిలో నాటుసారా పట్టివేత



**నారాయణపేట మేజర్ న్యూస్:** నల్లగుట్ట తండాలో ఎక్సైజ్ పోలీసులు ఆదివారం దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. దాడుల్లో ఆరు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని సుమారు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలియజేశారు. తాండకు చెందిన ఇద్దరు మహిళలను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంధర్బంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ నాటు తయారుచేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి దాడిలో సీఐ అశోక్ కుమార్, డిటిఎఫ్ సీఐ కవిత ఏక్సైజ్ ఎస్సై గురువయ్య , సిబ్బంది పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతినగర్ కాలనీ 8వ వార్డుకు చెందిన గొల్ల అలివేలమ్మ ఆదివారం మృతి చెందింది. స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపా, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం పంపించారు. కౌన్సిలర్ కదిరే జంపన్న, ఉమ్మల్ల రాములు, ఏర్పుల రాములు, పోలికల బాలస్వామి, గొల్ల శ్రీనివాసులు, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్‌లు ఆదివారం గొల్ల అలివేలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పంపిన రూ.5వేలు ఆర్థిక సాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## కన్నతల్లిని హత్య చేసిన కొడుకు

**గండీడ్ మేజర్ న్యూస్ :** నవ మాసాలు మోసి పెంచి పెద్దగా చేసిన కన్నతల్లిని కర్కశంగా కొడుకు హత్య చేసిన ఘటన గండీడ్ మండలం సల్కార్ పేట్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీస్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఈడిగి వెంకటమ్మ కొడుకు అయిన కృష్ణయ్య కొన్ని రోజుల క్రితం ఇల్లు అమ్మిన డబ్బుల కోసం నిత్యం గొడవపడేవారు. శనివారం రాత్రి తల్లితో గొడవ పడి ఆమెను ఇనుప రాడ్డుతో తలమీద కొట్టి గొంతు కోసి చంపి తల్లి శవమును తీసుకువెల్లి పక్కనే ఉన్న వెంకట్ రెడ్డికి చెందిన ప్లాటులో పడి వేశాడు. మృతురాలి తమ్ముడు రాములు గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో సంతోషంగా జీవిద్దాం : ఎమ్మెల్యే



**పాలమూరు మేజర్ న్యూస్ :** పోచమ్మ తల్లి ఆశీస్సులతో సంతోషంగా జీవిద్దాం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్‌నగర్ పురపాలక పరిధిలోని మూడవవార్డు ఏనుగొండలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షాలు మనందరిపై ఉండాలని, సుఖసంతో షాలతో ప్రజలంతా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, రామస్వామి, కొత్త కిరణ్, యాదయ్య, శ్రీను, మల్లేష్ పాల్గొన్నారు

## బిజెపి సభ్యత్వం ఒక పండుగలాగా జరుపుకుందాం : ఎంపి డీకే అరుణ



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** నారాయణ పేట్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఒక పండుగలాగ జరుపుకోవాలని అందరినీ ఆకట్టుకుని సభ్యత్వ సంఖ్య ని పెంచాలని దానికొరకు జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యత్వ కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయాలని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ, రాష్ట్ర మహిళా మోర్చ మాజీ అధ్యక్షు రాలు గీత మూర్తి ,ఉద్యమ నాయకుడు నగురావు నమాజీ తెలిపారు, నారాయణపేట్ శ్రీ లక్మి బాంకె ట్ హాల్లో జరిగిన బిజెపి సమావేశం వారు తెలిపారు.బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాసులు అధ్యక్షత జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రపంచం లోన్ అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపి గిన్నిస్ బుక్ రికార్డు పొందిందని వారు తెలిపారు.ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రం లో బిజెపి నీ అదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోవు రొజుల్లో తెలంగాణ లో బిజెపి అధికారం లోకి రావడం ఖాయం అని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిరాణించాలంటే ప్రజల పక్షాన ఉండి పనిచేయాలని పిలుపు నిచ్చారు తెరాస కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలు విసిగి పోతున్నారని ఇచిన్న హామీలను హామలు చేయడం లో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమములో జిల్లా సభ్యత్వ కన్వీనర్ లక్షికాంత్ రెడ్డి,కో కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, కెంచె శ్రీనివాసులు,ప్రసన్న బలరాం రెడ్డి, పున్నంచంద్ లాహోటి,జిల్లా ప్రధాన కార్యదర్శులు రఘురామయ్య గౌడ్,భాస్కర్, లక్షిశ్యామ్ సుందర్, %+ఖ% నర్సింలు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## సురవరం జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

### : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సురవరం ప్రతాపరెడ్డి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలోని సురవరం విగ్రహానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్ద ఆహ్లాదకరమైన పార్క్ ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. పత్రిక సంపాదకుడిగా, రచయితగా, పండితుడిగా ఉద్యమకారుడు గా సాగిన సురవరం ప్రతాపరెడ్డి జీవితం అనన్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ,కౌన్సిలర్స్, పిసిసి డెలిగేట్, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యన్నం



**పాలమూరు మేజర్ న్యూస్ :** పదోన్నతి పొందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉపాధ్యాయుల నిరీక్షణకు స్వస్తి చెప్పి, ఉపాధ్యాయుల బాధను అర్థం చేసుకొని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పదోన్నతి కల్పించిన ఏకైక ప్రభుత్వం తమదే అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి ఒలింపిక్స్ కు పంపించేందుకు కృషి చేయాలని, రానున్న రోజుల్లో సియం కప్ తో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసి సత్తా చాటాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం లో ఒక స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. విద్యార్థులకు మీరు క్రీడలో నైపుణ్యాలతో పాటుసమాజం పైన తల్లిదండ్రుల పైన గురువుల పైన గౌరవాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గారు పదోన్నతులు పొందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిఇఓ రవీందర్, కృష్ణమోహన్ , రాఘవ రెడ్డి, జగన్ మోహన్ గౌడ్, వేణుగోపాల్, లక్ష్మణ్ యాదవ్, వడ్డెన్న , రమేష్ బాబు, సుధాకర్ రెడ్డి, పీర్ మహ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

## ఏకీకృత పెన్షన్ విధానం మరో మోసమే

### - పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక పరిష్కారం : టీఎస్‌యుటిఎఫ్ డిమాండ్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సిపిఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్(యుపిఎస్) పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానం మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని, ఉద్యోగ ఉపాధ్యాయులను మరోసారి మోసం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నాగం పన్నిందని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ఏకైక పరిష్కార మార్గం అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే.రవికుమార్‌లు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరుతో ఇచ్చిన ప్రకటనకు స్పందిస్తూ ఈ ప్రకటనను టీఎస్ యుటిఎఫ్ నాయకులు విడుదల చేశారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50% పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60% ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం పైగా సిపిఎస్ లేదా యుపిఎస్‌లో చేరడం ఐచ్ఛికం అని పేర్కొనటంలోనే అసలు మోసం ఉందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి మరొక పేరు మాత్రమే ఏకీకృత పెన్షన్ విధానం అని దీనిలో పెద్దగా మార్పు ఏమి లేదని, ఉద్యోగ ఉపాధ్యాయులు తమ జీతం నుండి చందా చెల్లిస్తేనే పెన్షన్ ఇచ్చే విధానమేనని, ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీసును బట్టి 50% పెన్షను ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాల్సిందేనని డిమాండ్ చేశారు. పాత పింఛన్ విధానం ప్రవర్తరించే దాకా టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాటం కూడా సాగిస్తుందని తెలిపారు. నూతన పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ 1న నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతన్నకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో డి61 కెనాల్ కాలువలో పారుతున్న నీటిని పరిశీలించారు, కాలువలో నీరు రావడంతో గ్రామస్తులు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు, రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు, పెండింగ్లో ఉన్న కాలువలు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని పచ్చదనంతో సస్యశ్యామలం చేస్తామన్నారు, ఆయన వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ రెడ్డి, సంతు యాదవ్, శ్రీకాంత్, రమా కాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నాయకులు సింగం విజయ్ గౌడ్, బాలయ్య, మనోహర్ రెడ్డి, ఎముక జంగయ్య, గుమ్మకొండ రాజు, మల్లేష్, శ్రీధర్, గిరి నాయక్, గణేష్, కిషోర్, తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ సిఐని సన్మానించిన ట్రస్మా



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ ట్రాఫిక్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన భగవంతు రెడ్డి ని ఆదివారం జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ వారిని మర్యాదపూర్వకంగా శాలువతో మరియు పుష్పగుచ్చంతో సన్మానించారు. అలాగే జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, రాఘవేందర్ గౌడ్, రాంచందర్ జి, మల్లికార్జున్, భాను ప్రతాప్, అన్సార్, హుస్సేన్ తదితరులు వారిని సన్మానించారు.

## ఏకీకృత పెన్షన్ వద్దు పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక పరిష్కారం : టీఎస్ యుటిఎఫ్

**పాలమూరు మేజర్‌న్యూస్:** సిపిఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్(యుపిఎస్) పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానం మోసపూరితమైనదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ఏకైక పరిష్కార మార్గం అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్ ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరుతో ఇచ్చిన ప్రకటన పై వారు స్పందించారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించి చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం సిగ్గుచేటు అన్నారు. సిపిఎస్ లేదా యుపిఎస్ లో చేరడం ఐచ్ఛికం అని పేర్కొనటంలోనే అసలు మోసం ఉందని ఉద్యోగులు గ్రహించాలని తెలిపారు.పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించే టీఎస్ యుటిఎఫ్ పోరాటం కొనసాగిస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## పీఈటి ఉపాధ్యాయుడు రామకృష్ణను తక్షణమే విధుల నుండి తొలగించాలి

### - జాతీయ మలాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గ్యాంగు హన్మంతు







**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండలం లోని కాన్ కుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో పీఈటీ గా పనిచేస్తున్న రామకృష్ణను సస్పెండ్ చేయాలనీ మలాల ఐక్య వేదిక డిమాండు చేస్తున్నది కానుకుర్తి హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న దళిత విద్యార్థి లక్ష్మీప్రసాద్‌ను ఒక పశువును కొట్టినట్లు కొట్టిన రామకృష్ణను వెంటనే సస్పెండ్ చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు గ్యాంగ్ హనుమంతు డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన విరామం తర్వాత ఆటలు ఆడుతున్న సమయంలో బంతి రామకృష్ణకు తగలడం జరిగింది నువ్వే నాకు బంతితో కొట్టినావని దళిత విద్యార్థి లక్ష్మీప్రసాదను కర్రతో ఇష్టం వచ్చినట్లు చితకబాదడం జరిగింది ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ఆటలు నేర్పేపి ఈటి విద్యార్థి పై ఇలా కొట్టడం ఎంతవరకు సమంజసమని అయన అన్నారు వీలైతే రామకృష్ణను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు ఒక దళిత విద్యార్థి అయినందుకే ఇలా కొట్టినాడని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బక్క మాణిక్యప్ప జాతీయ మాలల ఐక్యవేదిక నారాయణపేట జిల్లా కోశాధికారి ఎంబి హనుమంతు పాల్గొన్నారు

## డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం

### - మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్






**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.... డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు 1వ బ్లాక్ నుండి 9వ బ్లాక్ వరకే వస్తున్నాయని, మిగతా 18 బ్లాకులకు మంచినీటి సౌకర్యం లేదని వారి దృష్టికి తెచ్చారు. కాలనీలో వీధిలైట్లు లేక చీకటిమయంగా మారిందని, దీంతో పాములు, తేళ్లు, విష సర్పాలతో ఆందోళన చెందుతున్నామని తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్ నుండి 3వ బ్లాక్ వరకు ప్రధాన రహదారి మరమ్మతు పనులు చేయాలని, కాలనీలోని అంతర్గతంగా ఉన్న రోడ్లకు సీసీ రోడ్లు వేయాలని వారు కోరారు. ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు, చెట్లు ఏపుగా పెరిగి విష సర్పాలకు నిలయంగా మారిందని, పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించాలని వారు కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పేదలకు, రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిందని అన్నారు. కాలనీలో సౌకర్యాలు మాత్రం ఏర్పాటు చేయకుండా మరిచిపోయారని, దీంతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వెంటనే డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తేవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి.మునీరుద్దీన్, సర్దార్ ఖాన్, మండ్ల రాజు, ఎండి.నిరంజన్, వనగంటి రమేష్, రవికుమార్ చారి, వినోద్ చారి, ఖాజా, నరసింహ, రియాజ్, గిరి, వెంకటేష్, శ్రీను, రాజేశ్వరి, విష్ణు, శేఖర్ గౌడ్, మహమ్మద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే జీఎంఆర్

### - ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**మదనాపురం (కొత్తకోట), మేజర్‌న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ 11వ వార్డులో గత కొంతకాలంగా నీటి ఎద్దడి సమస్య నెలకొంది. ఈ సమస్యను వార్డు సభ్యులు సుజ్ఞానం, జేసీ రత్నం లు వార్డు ప్రజలు 11వ వార్డు మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు జేయం మిషేక్ దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యులు జేఏం మిషేక్ 11వ వార్డు సభ్యులను తీసుకెళ్లి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) ను కలిసి వార్డులోని తాగునీటి సమస్య గురించి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ 11వ వార్డులో కరెంటు బోరు మోటర్ వేయించుటకు ఆదేశాలు జారీ చేశారు. 11వ వార్డు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జే యం మిషేక్, 11వ వార్డు సభ్యులు ఎన్ సుజ్ఞానం, జెసి రత్నం లు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : పానగల్, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్, ఖిల్లాఘణపురం, ఏదుల.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
7702532903,
8008622757